بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ  نَحۡمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِهِ الۡکَرِيۡمِ  وَعَلٰی عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 22.01.2016 (Telugu)

**ఇస్లాంలో శిక్ష భావన తప్పక యున్నది. కాని వెంటనే క్షమాపణ, విస్మరించు ఆజ్ఞ కూడ యున్నది. పాపము లేదా తప్ప చేసేవారిని శిక్షించుము. కాని ఈ శిక్ష వెనుక కూడ ఈ శిక్షతో పాపము చేయు లేదా నష్టము కలిగించు లేదా నేరము చేయు వారి సంస్కరణే కారణమై యుండవలెను. సంస్కరణ లక్ష్యమైనప్పడు ఏ శిక్ష ఇచ్చినచో ఈ లక్ష్యము నేరము నెరవేరునో శిక్షించే కంటే ముందు ఆలోచించుము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 22.01.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ సూక్తిని పఠించిరి.

وَجَزٰٓؤُا سَيِّئَةٍ سَيِّئَةٌ مِّثۡلُهَا ۚ فَمَنۡ عَفَا وَاَصۡلَحَ فَاَجۡرُهٗ عَلَى اللّٰهِ ؕ اِنَّهٗ لَا يُحِبُّ الظّٰلِمِيۡنَ

(అష్శూరా:40) అనగా చెడుకు ప్రతీకారము చేయబడిన చెడుకు సమానముండును. తప్పులను దిద్దుకొనువాడైనచో, ఎవడేని క్షమించినచో, దాని ప్రతిఫలము అల్లాహ్ బాధ్యత. నిశ్చయముగా అతడు అన్యాయవర్తులను ఇష్టపడడు.

ఇస్లాం బోధనలో ఏదేని తప్పుడు పని చేసే, నష్టము కలిగించే, అతడు చిన్న స్థాయిలో నష్టము కలిగించినను, పెద్ద స్థాయిలో నష్టము కలిగించినను శత్రువు అయినను అతని సంస్కరణ కోణమును ఉద్దేశములో యుంచుకోవలెనను బోధన గలదు. ఇస్లాంలో శిక్ష భావన తప్పక యున్నది. కాని వెంటనే క్షమాపణ, విస్మరించు ఆజ్ఞ కూడ యున్నది. ఈ సూక్తిలో మీరు వినినట్లు ఇదే ఆదేశము గలదు. పాపము లేదా తప్పు చేసేవారిని శిక్షించుము. కాని ఈ శిక్ష వెనుక కూడ ఈ శిక్షతో పాపము చేయు లేదా నష్టము కలిగించు లేదా నేరము చేయు వారి సంస్కరణే దాగి యుండవలెను. సంస్కరణ లక్ష్యమైనప్పుడు ఏ శిక్ష ఇచ్చినచో ఈ లక్ష్యము నెరవేరునో శిక్షించే కంటే ముందు ఆలోచించుము. ఆలోచించిన తరువాత కూడ నేరస్థుని స్థితిని చూచిన తరువాత క్షమించినచో ఆ నేరస్థుని సంస్కరణ అవకాశమున్నచో క్షమించుము లేదా శిక్షించినచో అయితే శిక్షించుము. ఈ క్షమించడంతో కూడ అల్లాహ్ తఆలా గొప్ప ప్రతిఫలమునకు మిమ్ములను వారసులుగా చేయును. చివరలో انه لا يحب الظالمين అని క్షమించుటలో హద్దులు దాటుటకు ప్రయత్నించినచో క్రూరులలో పరిగణింపబడుదురని స్పష్టము చేసెను. శిక్ష, సంస్కరణ గూర్చి ఈ ప్రాథమిక చట్టము, సూత్రము పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడెను. ఇది మన వ్యక్తిగత సమస్యలను కూడ ఆవహించి యున్నది. ప్రభుత్వ సమస్యలలో కూడ, అంతర్జాతీయ సమస్యలలో కూడ సమాజ సంస్కరణకు ప్రాథమికమైనది. నేను చెప్పినట్లు ఒక నేరస్థున్ని శిక్షించే ముఖ్య ఉద్దేశము సంస్కరణ, ప్రవర్తనలు మెరుగుపడడమే.

కేవలం శిక్షపైనే దృష్టి సారించకుము, సంస్కరణపై దృష్టి సారించుమని ఇస్లాం సూచించును. క్షమించినచో సంస్కరణ అగునని భావించినచో క్షమించుము. శిక్షించినచో సంస్కరణ అగునని పరిస్థితులు, సంఘటనలు సూచించినచో శిక్షించుము. నేరమును బట్టి శిక్ష యుండేటట్లు తప్పక చూడవలెను. నేరమును మించి శిక్షించినచో ఇది క్రూరము, దౌర్జన్యమగును. క్రూరము, దౌర్జన్యమును అల్లాహ్ తఆలా ఇష్టపడడు.

ఇస్లాంలో గత మతాల వలె అధికం, అల్పం లేదు. దీని గొప్ప ఉదాహరణలు మనకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో కనిపించును. నేరస్తుని సంస్కరణ అయినదని వారు చూచి అతి క్రూరమైన తమ శత్రువును కూడ క్షమించిరి. వారిపై, వారి సంతానముపై, వారి అనుచరులపై ఎంతటి దౌర్జన్యములు చేయబడలేదు? కాని శత్రువు క్షమాపణ కోరి, అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశానుసారము జీవితము గడుపుటకు ప్రతిజ్ఞ

చేయగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం సర్వము మరచిపోయి క్షమించిరి. హదీసులో ఇట్లు వచ్చును. మక్కా నుండి మదీనా ప్రస్థానము చేయుచున్నప్పుడు వారి కుమార్తె జైనబ్‌పై హబ్బార్ బిన్ అస్వద్ బల్లెము ప్రాణము తీయు దాడి చేసెను. అప్పుడు వారు గర్భవతి. ఈ దాడి వలన వారు గాయపడడమే కాక వారి గర్భము కూడ వృథా అయినది. తుదకు ఈ గాయము ప్రాణము తీసుకొనెను. ఈ నేరము వలన ఆ వ్యక్తికి మరణ శిక్ష విధించబడెను. కాని వారి క్షమాపణ ఎంత విశాలమైనదనగా తమ వైపరీత్యాలను, నేరమును అంగీకరించుచు అతడు క్షమాపణ యాచించగా ఆ హంతకున్ని కూడ క్షమించుచు ఇట్లనిరి. సరే హబ్బార్! ఇస్లాంను స్వీకరించు అనుగ్రహము ప్రసాదించి, నిజమైన పశ్చత్తాపము పడే అనుగ్రహమించి అల్లాహ్ నీపై ఉపకారము చేసెను.

ఇదే విధముగా కథనములలో ఇట్లు కూడ వచ్చును. ఒక కవి కాబ్ బిన్ జహీర్ యుండెను. ముస్లిం స్త్రీలపై తీవ్రమైన అసభ్యకర దాడులు చేయుచు వారి గౌరవమునకు భంగము కలిగించే దాడులు కూడ చేసేవాడు. ఇతన్ని కూడ శిక్షించాలని ఆదేశము వెలువడెను. మక్కా జయించిబడినప్పుడు కాబ్ సోదరుడు మక్కా జయించబడినది, నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో క్షమాపణ కోరడం మేలని ఉత్తరము వ్రాసెను. అతడు క్షమాపణ కోరుచు మదీనా వచ్చెను. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తి కరుణతో అతన్ని క్షమించిరి. అనంతరం అతడొక పద్యము (ఖసీదహ్) కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వినిపించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన తన ఒక చెద్దరు కూడ అతనికి బహుకరించిరి.

మరణ శిక్ష పడిన శత్రువు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానము నుండి క్షమించడమే కాక బహుమానము కూడ పొంది తిరిగిపోయెను. ఇటువంటి అనేక సంఘటనలు వారి జీవితములో కనిపించును. సంస్కరణ తరువాత వారు తమ వ్యక్తిగత శత్రువులను కూడ క్షమించిరి. తమ సమీప బంధువుల శత్రువులను కూడ క్షమించిరి. ఇస్లాం శత్రువులను కూడ క్షమించిరి. కాని సంస్కరణకు శిక్ష అనివార్యమైనచో వారు శిక్షించిరి కూడ. ఈ ఆదేశమ ముఖ్య ఉద్ధేశము ప్రతీకారము కాదు, సంస్కరణయే. షూరా అధ్యయములోని 41వ ఈ సూక్తిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకములు, ప్రవచనములలో అనేక చోట్ల వివరించిరి. వారి 13 పుస్తకములలో ప్రస్తావన కనిపించును, బహుశా ఇంతకంటే ఎక్కువ కూడ యుండవచ్చును. వీటిలో 21, 22 చోట్ల దీనిని వివరించిరి. ఇదే విధముగా తమ సమావేశములలో కూడ అనేక చోట్ల ప్రస్తావించిరి. ఇస్లాం తత్వజ్ఞానంలో శిక్ష, క్షమాపణ, స్ఫూర్తి తత్వమును ప్రస్తావించుచు వారిట్లనిరి. చేయబడిన పాపమును బట్టి పాపమునకు శిక్ష గలదు. (సూక్తి ఆధారముగా) కాని సంస్కరణ అగునని, పీడనము ఏర్పడని స్థితిలో క్షమాపణ సందర్భానుసారము యున్నచో, అసందర్భముగా యుండనిచో పాపమును క్షమించిన వ్యక్తి అందుకు ప్రతిఫలము పొందును. (అనగా క్షమించు వ్యక్తి అల్లాహ్ తఆలా వద్ద ప్రతిఫలము పొందును) అనవసరముగా ప్రతి చోట చెడును ఎదురించికూడదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధన కాదని (అనగా కొన్ని చోట్ల చెడును ఎదురించవలసి వచ్చును). దుష్టులను, క్రూరులను శిక్షించకుండా యుండకూదని ఈ సూక్తితో స్పష్టమగునని వారనిరి. ఈ సందర్భము క్షమించదగదా, శిక్షించదగదా గమనించవలెనని బోధన గలదు. నేరస్తుని మేలు, ప్రజల మేలును గుర్తించి చర్య చేపట్టవలెను. నేడు మానవ హక్కుల నాయకులు ఒక వైపు ఒరిగినారు. ఒకరు ఎంత పెద్ద తప్పు చేసినా, మానవ సహానుభూతి పేరిట నేరస్తులకు సహకరించినందున నేర భావనే లేకుండా పోయింది. హంతకులు, వృత్తి రీత్యా హంతకులు లేదా గర్వము, అహంకారములో ఎంత విర్రవీగుచున్నారనగా తమ జీవితము తప్ప మిగతా వారి జీవిత ప్రాముఖ్యతే లేకుండా పోయినది. హతుని వారసులు క్షమించితే తప్ప ఇటువంటి హంతకులకు మరణ శిక్షే పడవలెను.

నేరస్తుని పక్షములో ఏది మేలో అది మాత్రమే చూడకూడదు. కొన్ని సార్లు నేరస్తునికి ఏది మేలో అలాగే సమాజానికి ఏది మేలో కూడ గమనించవలెను. కొన్ని సందర్భాలలో చిన్న దానిని పెద్ద దాని కొరకు త్యాగము చేయవలసి వచ్చును లేదా సమాజ విశాల ప్రయోజనమును దృష్టిలో వుంచుకోవలసి వచ్చును. ఫలితముగా సమాజముపై ఎటువంటి ప్రభావము పడునో కూడ ఆలోచించవలెను. ఇంత పెద్ద నేరస్తుడు ఒక నేరము చేసి తప్పించుకున్నాడని కొన్ని సార్లు సమాజముపై ప్రభావము పడును. ఇలా మనము కూడ తప్పు చేసి క్షమాపణ

కోరుదామని దుష్ట స్వభావికులు భావింతురు. ఈ స్థితి నేరస్థులు నేరము చేయుటకు సాహసము, శక్తి కలిగించును. క్షమాపణలు నేరస్థులను మరింత ధైర్యవంతులుగా చేసినప్పుడు క్షమించకూడదు, శిక్షించవలెను. ఇస్లాం అందమైన బోధనను తౌరాత్, ఇంజీల్‌నకు పోటీగా పోల్చుచు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నీవు చెడును ఎదురించకని ఇంజీల్‌లో (వ్రాసి యున్నది. అనగా ఇంజీల్ బోధన అధికము వైపు వంగినది. కొన్ని ప్రత్యేక పరిస్థితులు తప్ప మానవుడు వాటిని ఆచరించలేడు. మరో వైపు తౌరాత్ బోధనను చూడగా అది అల్పము వైపు వంగి యున్నది. ప్రాణమునకు బదులు ప్రాణము, నేత్రమునకు బదులు నేత్రము, చెవికి బదులు చెవి, దంతమునకు బదులు దంతమును తీయమని ఒక వైపునే దృష్టి సారించనైనది. ఇందులో క్షమాపణ, విస్మరణ పేరును కూడ ప్రస్తావించలేదు. కాని అధికము, అల్పమును వీడి స్వభావమునకు సరియైన పవిత్ర దారి పవిత్ర ఖుర్‌ఆన్ మనకు చూపెను. ఉదా॥ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు గలదు. وَجَزٰٓؤُا سَيِّئَةٍ سَيِّئَةٌ مِّثْلُهَا ۚ فَمَنْ عَفَا وَاَصْلَحَ فَاَجْرُهٗ عَلَى اللّٰهِ ؕ అనగా చెడుకు ప్రతీకారము చేయబడిన చెడుకు సమానముండును. తప్పులను దిద్దుకొనువాడైనచో, సంస్కరణ ఉద్దేశముతో అసందర్భముగా కాక సందర్భానుసారము ఎవడేని క్షమించినచో, దాని ప్రతిఫలము అల్లాహ్ బాధ్యత.

ఇస్లాం బోధనలోనే ప్రతి కాలములో శిక్ష గురించి లేదా ఇతర విషయములలలో ప్రపంచ సమస్యలకు పరిష్కారము గలదు. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఒక పక్షమునకు క్షమించుట తెలియనే తెలియదు. తాత ముత్తాతల కాలపు వివాదములను కూడ గుర్తుంచుకుందురు. మరో వైపు సత్కార్యములపై మచ్చగా ఆక్రోశము, చలనం లేకుండా యుందురు. క్షమాపణ పేరున స్వాభిమానమును ప్రదర్శింతురు. స్వాభిమానమును కూడ చంపుకోకూడదు, హింసకు కూడ పాల్పడకూడదు. ఒకరి కుమార్తె, సోదరి మానము, శీలముపై ఎవరైనా దాడి చేసినచో చట్ట పరిధిలో యుంటూ చర్య తీసుకోవలెను. అక్కడ క్షమించే ప్రశ్నే రాకూడదు. కనుక క్షమాపణ, స్వాభిమనరహితములో భేదమును గుర్తించుటకు ప్రయత్నించవలెను. కాని ఎట్టి పరిస్థితిలోను చట్ట ఉల్లంఘునకు పాల్పడకూడదను నిబంధన గలదు.

ఈ కోణమును అనేక చోట్ల హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివరించిరి. మరికొన్ని వారి పంక్తులను ప్రవేశపెట్టదను. బాహ్యముగా చూచినచో ఒకే విషయము ప్రతి చోట వచ్చినట్లు తెలియును కాని ప్రతి సందర్భమున వారు విభిన్న కోణములో విభిన్న ఉపదేశము చేసిరి. ఒక చోట వారిట్లనిరి. చేయబడిన చెడుకు సమానంగా ప్రతీకారముండవలెను. సంస్కరణ ఏర్పడి, చెడు ఏర్పడని స్థితిలో ఎవరైనా క్షమించినచో అతడితో అల్లాహ్ తఆలా రాజీ పడును. పవిత్ర ఖుర్‌ఆన్ ఆధారముగా ప్రతి చోట ప్రతీకారము ప్రశంసనీయము కాదు. (ప్రతీకారము తీర్చుకొనుట ప్రశంసించదగ్గది కాదు) ప్రతి చోట క్షమాపణ కూడ ప్రశంసనీయము కాదు. సందర్భానుసారము వ్యవహరించవలెను. విచ్చలవిడిగా కాక ప్రతీకారము, క్షమాపణ సందర్భానుసారము యుండవలెనని పవిత్ర ఖుర్‌ఆన్ భావము.

సదుద్దేశము కలిగి, అతని కార్యము, పని సంస్కరణ కోరునదైన వ్యక్తిని అల్లాహ్ తఆలా ఇష్టపడును. స్వాభిమానము లేని వ్యక్తి క్షమించినచో అల్లాహ్ తఆలా రాజీ పడదు. ప్రతీకార ఉద్దేశము కలిగిన వ్యక్తిని కూడ అల్లాహ్ తఆలా ఇష్టపడదు. ఈ రెండు విషయములు దృష్టియందుండవలెను. అసలే స్వాభిమానము లేకుండా క్షమించుటను కూడ అల్లాహ్ తఆలా ఇష్టపడదు. ప్రతీకార ఉద్దేశము కలిగిన వ్యక్తి కూడ అల్లాహ్ తఆలాను అసంతృప్తికి గురిచేయును. కనుక ఇరు హద్దులను దృష్టిలో వుంచుకొని క్షమాపణ, శిక్ష అను రెండింటిని నిర్ణయించవలెను. ఈ విషయమును జమాఅత్ పదవిదారులు, వ్యవస్థ కూడ గుర్తుంచుకోవలెను. సాధారణముగా దృష్టియందుంచుకుందురు. కొందరికి వ్యతిరేకంగా కొన్ని తీర్పులు, లేదా కొన్ని సిఫారసులు నా వద్దకు వచ్చును. ప్రతీకార ఉద్దేశము కలిగియుండునని నేను అనను. కాని కొన్ని సార్లు తప్పక కఠిన భావముతో కూడి యుండును. కొన్ని అవసరాన్ని మించి మెత్తదనము, క్షమాపణ కలిగియుండును. అవి చెడును సృష్టించును. శిక్షించుట మంచిది కాదు, క్షమించుట ప్రశంసనీయము కాదు. అసలు విషయము అల్లాహ్ తఆలా ప్రీతి. సంస్కరణ లక్ష్యమైనప్పుడే ఇది లభించును. ఇందుకు శాఖలు ప్రయత్నించవలెను. ఉమూరె ఆమ్మ అయినను, న్యాయవ్యవస్థ (ఖజా) అయినను చాలా లోతుగా ఆలోచించి సిఫారసు, నిర్ణయములు చేయవలెను. తద్వారా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందగల

నిజమైన వ్యవస్థ, పరిస్థితులు మన జమాఅత్‌లో ఏర్పడవలెను. ఇందులకు అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయుచు సహాయము యాచించవలసిన అవసరము గలదు. ఎప్పుడు తీర్పు చెప్పినా దుఆతో చెప్పవలెను. తద్వారా వర్తమాన ఖలీఫాకు సిఫారసు చేయవలెను. ఇలా ఎవరికి విరుద్ధముగా సిఫారసు చేయబడుచున్నదో అతడు కూడ, జమఅత్ వ్యవస్థ కూడ అన్ని రకాల దుష్ప్రభావముల నుండి సురక్షితముగా యుండవచ్చును. ఎటువంటి నిర్ణయము కూడ జమాఅత్‌లో అసహనానికి కారణము కాకూడదు.

మరో చోట నసీమె దావత్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్లాం విమర్శకులైన ముస్లిమేతరులకు సమాధానముగా మాట్లాడుచు ఈ అందమైన బోధన మరో మతములో లేదని వారికి తెలియవలెనని చాలా స్పష్టముగా ఈ అంశమును తెలిపిరి. ఎవరైనా మీకు దుఃఖము కలిగించినచో అనగా ఉదా॥ మీ దంతము లేదా కన్ను విరగ్గొట్టినచో అతడు చేసినంతయే ప్రతీకారము తీసుకోవలెను. ఏదేని సత్ఫలితము, సంస్కరణ ఏర్పడే అవకాశమున్నచో క్షమించుము. ఉదా॥ నేరస్తుడు ఈ అలవాటును వీడును. (సంస్కరణ ఏర్పడి నేరస్తుడు చెడును వీడినచో) అటువంటి స్థితిలో క్షమించుటయే మేలు. ఇలా క్షమించినచో అల్లాహ్ తఆలా రాజీ పడును.

మన ఆహారము కూడ మార్చవలసిన అవసరముండునట్లే ఇది ప్రకృతి చట్టము. వాతావరణ మార్పులను బట్టి అల్లాహ్ తఆలా కూడ ఆహారము పుట్టించెను. ఇదే విధముగా వేసవి, శీతాకాలములో దుస్తులు మారును. ఇవన్నియు ప్రకృతి చట్టము ప్రకారమున్నవి. కనుక మన ప్రవర్తన వ్యవహారము కూడ సందర్భానుసారము మార్పును కోరును. ఒక సారి ప్రకోపమును చూపించవలన సమయముండును. అక్కడ మెత్తదనము, విస్మరణతో పని చెడిపోవును. మరోసారి మెత్తదనము, విస్మరణ సమయముండును. అక్కడ ప్రకోపము ప్రదర్శించుట హేయమగును. అనగా ప్రతి సమయము, ప్రతి చోట ఒక విషయమును ఆశించును. సంస్కరణ సమయములను పాటించని వ్యక్తి మానవుడు కాదు పశువు. సంస్కారము గల వ్యక్తి కాదు నీచుడు.

మరో చోట వారిట్లనిరి. ప్రయోజనము లేని క్షమాపణ, విస్మరణ మంచిది కాదు. ఎందుకనగా దీనితో ప్రవర్తనలు చెడిపోవును. వ్యవస్థ చెల్లా చెదురైపోవును. సంస్కరణ ఉద్దేశమున్న క్షమాపణకు అనుమతి గలదు.

ప్రతి వ్యక్తి తమ రోజువారి సమస్యలలో, పరస్పర సంబంధములను, ఇతరుల గురించి ఎలా ఆలోచించుచున్నాడు, తన గురించి ఏమి ఆలోచించుచున్నాడని పరిశీలించుకోవలెను. ఇటుల సమాజములో ఒక అందము ఏర్పడును. ప్రతి సందర్భమున ప్రతి కార్యములో అల్లాహ్ తఆలా ప్రీతి దృష్టియందుండ వలెను. ఇది జరిగినప్పుడు సంస్కరణ సంభవించును.

ఈ రెండు విషయములను సదా గుర్తుంచుకోవలెను. మనము సంస్కరించవలెను, దుష్టత్వములను నివారించవలెనని జ్ఞప్తియందుంచుకోవలెను. సమాజములో శాంతి, భద్రతల వాతావరణము ఏర్పడవలెను. అన్నిటిని మించి అల్లాహ్ తఆలాను రాజీ చేయవలెను. ఎందుకనగా అతడు క్రూరులను ఇష్టపడడు. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములను అర్థము చేసుకొని, వాటిని ఆచరించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ 11 జనవరిన రబ్వాలో అమరులైన (హత్యకు గురైన) గౌరవనీయులైన బిలాల్ మహ్మూద్ గారి సద్గుణములను, సేవలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,
..............................................................................
..............................................................................
..............................................................................